


**ధాన్యం కొనుగోళ్ళు సజావుగా చేయాలి**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 23 ఏప్రిల్, 2024 | పేజీలు : 6


## కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులకు పంపాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**



**ప్రజాపక్షం/చివ్వెంల :** ఐకెపి కేంద్రాల కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే ట్యాగింగ్ మిల్లులకు పంపానలి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. సోమవారం చివ్వెంల మండలం వల్లా భాపురంలోని పిఏసిఎస్ ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు చిడిమట్ల వెంకన్న తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతుతో మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని, కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 89,598,280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. చెల్లింపులు దాదాపు రూ.60 కోట్లకు పైగా చేశామన్నారు. జిల్లాలో అకాల వర్షాలు పడుతున్నందున టార్ఫాలిన్లు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, మండల ప్రత్యేక అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని రైతులకు చెల్లింపుల్లో ఆలసత్వం చేయవద్దని సూచించారు. అన్ని కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం, కాంటాలు, గోనె సంచులు, టార్ఫాలిన్లు తప్పక ఉండాలని దేశించారు. అనంతరం కోదాడలోని తమ్మరబండ పాలెంలో గల శ్రీ ధనలక్ష్మీ పార్‌బాయిల్డ్ రైస్‌మిల్‌ను తనిఖీ చేసి పెండింగ్ సిఎంఆర్ సత్వరమే ఎఫ్‌సిఐకిఅందించాలని, మిల్లులో గల స్టాక్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్‌వో మోహన్‌బాబు, తహసీల్దార్లు కృష్ణయ్య, సాయి గౌడ్, మిల్లు యజమాని ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బావమరిది హత్య కేసులో బావకు జీవిత ఖైదు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బావమర్దిని హత్యచేసిన సంఘటనలో బావకు జిల్లాకోర్టు జీవిత ఖైదు విధించిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం మాధాపూర్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి వెంకటేశం తన భార్య కృష్ణవేణితో తరచుగా గొడవ పడుతూ ఉండేవాడు. గొడవ సందర్భంగా కృష్ణవేణి అన్న రాచకొండ రమేష్, తన బావ అగు ఎర్రబెల్లి వెంకటేశ్ ను ఎందుకు తన చెల్లితో గొడవ పడుతున్నావని ప్రశ్నించడంతో ఇటుకతో బలంగా కొట్టడం వల్ల చికిత్స పొందుతూ మృతి చెందారు.మరణించిన రమేష్ భార్య అనిత తుర్కపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, క్రిమినల్ కేసుగా నమోదు చేసిన అప్పటి యాదగిరిగుట్ట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నవీన్ రెడ్డి, ఎస్.ఐ మధు బాబులు కేసు విచారణ జరిపి చార్జిషీటును కోర్టు కు అందించారు.జిల్లా కోర్టులో పూర్తి విచారణ తదుపరి నేరం రుజువు కావడంతో ఎర్రబెల్లి వెంకటేశంకు జీవిత ఖైదు తో పాటుగా పదివేల రూపాయల జరిమాన విదిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు తీర్పు వెలువరించారు.ఇట్టి కేసు విచారణలో శ్రీనివాస్ రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటరు, తుర్కపల్లి కోర్టు కానిస్టేబుల్ అశోక్ విధులు నిర్వర్తించారు.

## సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయులు కామ్రేడ్ లెనిన్

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శ గోదా శ్రీరాములు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ 1917లో ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని రష్యా దేశంలో అంతర్యుద్ధంగా మార్చి కార్మికవర్గం ద్వారా విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. భారతదేశంలో రోజురోజుకు నిరుద్యోగం, ఆకలి, అసమానతలు పెరిగిపోతున్నాయని చెప్పారు. దేశంలో 60 శాతం సంపద ఒక శాతం మంది కార్పొరేట్ వ్యక్తుల దగ్గర ఉందని అన్నారు. పదేండ్ల మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రుణ మాఫీలు ప్రకటిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని, అధిక ధరల భారాన్ని మోపిందన్నారు. నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరొకసారి గెలుపొందడం కోసం మతోన్మాద బీజేపీ పార్టీ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థగా వాడుకుంటుందన్నారు. సిబిఐ, ఈడీ, ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉద్యమకారులు, ప్రతి పక్ష నాయకులపై ప్రయోగించి అక్రమ అరెస్టులను చేస్తుందన్నారు. ప్రజల వ్యక్తిగత మత విశ్వాసాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి ఎలాగైనా ఎన్నికల్లో గెలుపొందాలనే కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు. వేల కోట్ల రూపాయలను ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో దోచుకుందన్నారు. గిట్టుబాటు ధర అడిగినందుకు ఢిల్లీలో రైతాంగం పై కాల్పులు జరిపి చంపివేసిందన్నారు. ప్రజా ఉద్యమాలే దేశంలో ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఓడించగలవన్నారు. ఈ సమావేశం లో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనిల్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ , డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్ష కాసపాక దయాకర్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, కొమ్ము బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బిఆర్ఎస్ నామరూపం లేకుండా పోతుంది

**ఎంఎల్ఏ మందుల సామేల్**



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నామరూపం లేకుండా పోతుందని తుంగుతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమమవారం గానుగబండ గ్రామ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డితో పాటు పంజాల శ్రవణ్, ఎనగందుల అశోక్, బింగి నవీన్,బొల్లోజు పిచ్చమ్మ,అబ్బగాని రాములకు ఎమ్మెల్యే సామేల్ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తలను అందరికి కలుపుకుని పోతూ పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎలాంటి గ్రూపు తగాదాలు లేకుండా సమిష్టి కృషితో పనిచేయాలన్నారు.కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,గానుగబండ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోర జలంధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,రేటినేని శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచందర్, గుండగాని సోమయ్య, లింగయ్య, పోలెపాక సుదర్శన్,జక్కుల వెంకన్న పాల్గొన్నారు.

## వైన్స్ నుంచి బెల్ట్‌షాపులకు భారీగా మద్యం తరలింపు

**ఎన్నికల కోడ్ ఊసేలేదు**
**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో వైన్ షాపుల యజమానులు సిండికేట్ అయి బెల్ట్‌షాపులకు అన్ని కంపెనీల మద్యం అమ్ముతున్నారని వైస్ షాపుల్లో మాత్రం కొన్ని కంపెనీల వైన్స్ మాత్రం అందుబాటులో ఉంచుతున్నారని వైన్ షాప్‌ల ముందు మద్యం ప్రియులు ద షట్టర్ బంద్‌చేసి ఆందోళన చేసిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంగా మద్యం ప్రియులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న బెల్ట్‌షాపులకు మాత్రం అన్ని కంపెనీల మద్యం పంపిస్తున్నారని ఈ వైన్ షాపులలో మాత్రం కాస్ట్లీ వైన్, బడ్వైజర్ మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారని మిగతావి బెల్ట్ షాపులల లభ్యమవుతున్నా యన్నారు.వైష్ షాప్ వద్ద రూ.15.0లకు కింగ్‌ఫిషర్‌లైట్ బీర్ బెల్ట్ షాపుల్లో 220లకు అమ్ముతున్నారని ,వైన్ షాపు యజమాన్యం అధిక లాభార్జన కోసం బెల్ట్ షాపులకు అధిక మద్యం స్టాక్ చూపిస్తూ వైన్ షాపుల్లో మాత్రం తక్కువ ఉంచుతున్నారన్న మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ మాత్రం అంటి అంటనట్లు వ్యవహరిస్తుందని ఇటువంటి సంఘటన ఇంకొకసారి జరగకుండా ఎక్సైజ్‌శాఖ వారు చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్



**ప్రజాపక్షం/కోదాడ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారత రత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఖమ్మం పార్లమెంట్ తెదేపా ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలో భారత రాష్ట్రపతికి పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గం నండి అన్ని గ్రామాలలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోస్ట్‌కార్డులు రాష్ట్రపతికి వేయాలన్నారు.కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ, మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, గుడిమళ్ల నరసింహారావు,కోటి లక్ష్మీ, గుడిమళ్ల దివ్య, ప్రదీప్‌కుమార్, రామారావు, విజయరామ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఆగని వలసలు



**ప్రజాపక్షం/నందికొండ :** నాగార్జున సాగర్ నియోజకవర్గంలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది చేరికలపర్వం కొనసాగుతూనే ఉంది ఇప్పటికే నియోజకవర్గంలో ముఖ్య నాయకులు కారు దిగి చేయి పట్టుకోవడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయ్యి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. సోమవారం మరో ముఖ్య బిఆర్ఎస్ నాయకుడు మాజీ వైస్ చెర్మన్, కౌన్సిలర్ మందా రఘువీర్ బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నివాసంలో శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, జనారెడ్డి,టీపీసీసీ సెక్రెటరీ కర్నాటి లింగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొద్దుకురి రాంబాబు ,ఉంగరాల శ్రీను, జంగయ్య ,నాగరాజు , క్లాస్ వన్ కాంట్రాక్టర్ ప్రదీప్ , మోహన్ నాయక్ ,చిన్ని , పయ ర్థ బాబురావు ,మంద సంజీవయ్య పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం




**ప్రజాపక్షం/సూర్యాపేట :** సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భావం భారత దేశ విప్లవానికి నాంది పలికిన రోజు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్‌లో లెనిన్ 154 జయంతి, సిపిఐ ఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రియానిస్టు పార్టీల ధోరణిని వ్యతిరేకిస్తూ 1969 ఏప్రిల్ 22న కామ్రేడ్ లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ చారుమజుందార్ ఆధ్వర్యంలో పార్టీ ఏర్పాటైనట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు భఊమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం ఎందరో వీరులు అమరులయ్యారని గుర్తు చేశారు. అమరుల స్ఫూర్తితో ఎర్ర జెండాని చేతబట్టి సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడుతూ దేశంలో విప్లవ సాధనే లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముందుకు సాగుతుందన్నారు. ప్రజలు పోరాటే ఎర్రజెండాకు అండగా నిలిచి కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాను అడ్డుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఎ కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు మారసాని చంద్రకళ, రేణుక, వీరబోయిన రమేష్, సయ్యద్, లింగయ్య, జయమ్మ, పద్మ, ఉపేందర్, నాగయ్య, విజయ్‌రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బీఆర్‌ఎస్‌కు భారీ షాక్



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల ప్రచార జోరు జరుగుతుండగా సోమవారం మిర్యాలగూడలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడుతుండడంతో పార్టీ నాయకులు, శ్రేణులు అయోమయానికి గురవుతున్నట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ ఛైర్మన్ గార్లపాటి నిరంజన్‌రెడ్డి, అభ్యాస్ విద్యా సంస్థల ఛైర్మన్, 25వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా సీనియర్ నాయకుడు ఎండి.మదారబ్‌బాబాలు సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఛైర్మన్ గార్లపాటి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని కాంగ్రెస్‌లో భారీ చేరికలు ఉంటాయన్నారు. రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మేమందరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను పర్యటిస్తామని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ నాయకుడు మదార్‌బాబాలు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటామని, పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో నీటి సంఘాల మాజీ ఛైర్మన్ గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, మునీర్, గౌస్ ఖాన్, తులసీ, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలి



**ప్రజాపక్షం/చండూరు :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి త్యాగల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు అభ్యర్థులను గెలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మిర్యాలగూడ మాజీ ఎంఎల్‌ఎ జూలకంటి రంగారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం చండూరు , గట్టుప్పల మండలాలలో జూలకంటి రంగారెడ్డి సిపిఎం భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలని ప్రజలను కోరారు. కమ్యూనిస్టులు ప్రజా గొంతుకై ప్రజా సమస్యలపై గళం విప్పుతారని అన్నారు. పది సంవత్సరాలుగా దేవాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైదని అన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇస్తే దేశాన్ని అమ్మతారని అన్నారు. ప్రజలకు ఎలాంటి హక్కులు లేకుండా రాజ్యాంగాన్నే మార్చడానికి బిజెపి కుట్ర పన్నుతుందని అన్నారు. ఎంపి అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ భువనగిరి ఎంపిగా అవకాశం కల్పిస్తే ప్రజా పోరాటాల ద్వార నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సిపిఎం కు ఓటు వేసి ఈ ప్రాంతాన్ని అబివృద్ధి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు త్రాగు నీరు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, పిఎన్‌ఎం కట్ట నర్సింహ్మా, పాలడుగు నాగార్జున,పాలడుగు ప్రభావతి, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, మండల పార్టీ సహాయ కార్యదర్శి జెర్రిపోతు ధనుంజయ్యగౌడ్, గడ్డం వెంకటేశం,వెంకటరామిరెడ్డి, కొండ వెంకన్న, చిట్టిమల్ల లింగయ్య, కుంభం కృష్ణారెడ్డి, సత్యనారాయణ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు స్వామి రామానంద తీర్థ నైపుణ్య యూనివర్సిటీలో ఆసక్తి అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జలాల్‌పురంలోని ఈ యూనివర్సిటీ తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం ద్వారా నిర్వహింపబడే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలలో యస్.సి, యస్.టి, మైనారిటీ విధ్యార్థిని, విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 3,4,5 నెలల స్వల్పకాలిక వ్యవధితో బీకాం అర్హతతో ఎకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ,ఇంటర్ తో బేసిక్ కంప్యుటర్స్, డాట ఎంట్రీ ఆపరేటర్ కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, పదవ తరగతితో ఆటోమొబైల్,వీలర్ సర్వీసింగ్,సెల్ఫోన్ , ఎలక్ట్రానిక్ వస్తువుల రిఫైర్,ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్,సోలార్ సిస్టమ్ ఇన్సులేషన్ సర్వీస్ లలో శిక్షణకు దరఖాస్తులను కోరుతున్నారు. ఐటిఐ చేసిన వారికి ప్రాధాన్యం. శిక్షణ పూర్తి అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి రంగంలో స్థిరపడేలా ప్రోత్సహించనున్నారు. శిక్షణ కాలంలో హాస్టల్ వసతి కల్పించబడును.వయస్సు 1835 సంవత్సరముల మధ్య ఉండాలి. ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, రెండు పాస్పోర్ట్ ఫోటోలు,ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో మే1న సోమవారం ఉ గం10 లకు సంస్థలో హాజరు కావాలని సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ఆర్ లక్ష్మి గురువారం తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత వెబ్సైట్ ను గానీ లేదా 9133908000, 9133908111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు.

## టాటా ఎఐజి ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/అనంతగిరి :** టాటా ఏఐజి ప్రమాద భీమా కింద కేవలం రూ.399ల ప్రిమీయం కడితే రూ.10లక్షల భీమా పొందవచ్చని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన దేశబోయిన లక్ష్మీకాంత ఇటీవల పాముకాటుతో మృతిచెందారు. కాగా ఆమె రూ.399లు చెల్లించి పోస్టల్‌లో టాటా ఏఐజి ప్రమాదభీమా చేయించుకోవడంతో ప్రమాదభీమా కింద వచ్చిన రూ.10లక్షల చెక్కును మృతురాలి కుటుంబానికి పోస్టాఫీస్ అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజి ప్రమాద భీమా పథకాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.1000ల ప్రీమియం కడితే ప్రమాదభీమా కింద రూ.20లక్షల భీమా నగదు వస్తుందన్నారు. కార్యక్రమంలో రవీంద్రనాయక్, రాజేశ్వర్‌రెడ్డి, ఎంవో కోటయ్య, విపిఎం సురేందర్,గ్రామ మాజీ సర్పంచ్ జానమ్మ, వెంకటప్పయ్య, మోజేషు, రామాంజనేయులు, శ్రీను,నాగేశ్వరరావు,శ్రీను, వీరబాబు పాల్గొన్నారు.

## ఘనంగా కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున నిట్స్ ఒలంపియాడ్ పాఠశాలలో కిడ్స్ గ్రాడ్యువేషన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు, గోల్డ్ మెడల్స్‌ను పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి, బిక్కి రామన్న, బెల్లకొండ రమేష్, దగ్గుల యశ్వంత్, బదావత్ వీరన్న, మోహమ్మద్ మతిన్, మౌనిక, నవ్య, సునీత, యాస్మిన్, విద్యార్థులల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ :** అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు, వర్షానికి నల్లగొండ నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామ పరిధిలో కౌలు రైతు శ్రవణ్ గౌడ్‌కు చెందిన మునగతోట పూర్తిగా నేల మట్టమైంది. నష్ట పోయిన రైతు శ్రవణ్‌ని ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నియోజకవర్గ పరిధిలో కురిసిన వర్షంతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి వివరాలను సేకరించి పంటల నష్ట పరిహారం అంచనా వేసి వెంటనే వారికి నష్ట పరిహారం అందించాలని కోరారు. ఇందులో నిమ్మ, బతాయి, మామిడి తోటలే ఎక్కువగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట కల్వకుంట్ల శ్రీనివాస రెడ్డి, రొమ్ముల నాగయ్య, కల్వకుంట్ల శ్రీకాంత్ రెడ్డి, ఎస్‌కె లతీఫ్,ముక్కాముల వెంకన్న, పోలోజు వేంకటా చారి,అల్లుబెల్లి సైదిరెడ్డి, యర్రమాద శంకర్ రెడ్డి ,కట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు భూమాతచే సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల నిషేధం గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భూమాత వేషధారణిగా సాయి శ్రీనిధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి నుండి చేతి సంచితో భూమాతను సకల జీవరాశిని కాపాడుకోవాలని కోరింది. కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ మా ప్రయత్నంగా మేము ఎంత నిషేధించినప్పటికి ప్రతి ఒక్కరిలో స్వచ్ఛంధంగా మార్పు రావాలన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్, సభ్యులు తల్లమల్ల హసేన్, మాడిశెట్టి శ్రీనివాస్, బోనగిరి సతీష్,తొనుకునూరి కృష్ణమూర్తి,కొక్కుల సంపత్, నాతాల మన్మధరెడ్డి, డాక్టర్ తోట అలేఖ్య,గూడూరు నాగేశ్వరరావు,శానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,పర్యావరణ ఇంజనీర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థికి ఉపాధి కూలీల మద్దతు అవసరం



**ప్రజాపక్షం/ఆలేరు :** సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌కు ఉపాధి కూలీల మద్దతు అవసరమని మాజీ సర్పంచ్ జూకంటి పౌలు అన్నారు. సోమవారం ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీగా 35 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న అతనికి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు మిట్ట శంకరయ్య, వీర సారపు అంజయ్య, బింగి చంద్రయ్య, లక్ష్మి, సత్య రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోసిపోయిన సర్వసభ్య సమావేశం



**ప్రజాపక్షం/చివ్వెంల :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధరావత్ కుమారి అధ్యక్షతన సోమవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొద్ది మంది ఎంపిటిసి సభ్యులు, ప్రత్యేక అధికారులు మాత్రమే హాజరు కావడంతో సభ అంతంత మాత్రంగానే ప్రజా సమ్సయలపై దృష్టి పెట్టకుండా మమా అనిపించారు. వేసవికాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య, ఉపాధఇ హామీ పనులపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమావేశంలో మాత్రం అధికారులు ఏలాంటి ప్రస్తావన లేకుండా ముగించారు. లోక్‌సభ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఈ సర్వసభ్య సమావేశంలో ఏ విధమైన తీర్మానాలు లేకుండా ముగించారు. ఈ సమావేశంలో ఎంపిడివో సిహెచ్ సంతోష్ కుమార్, తహసీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిక

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కందిగడ్డ తండా మాజీ సర్పంచ్ కేతావత్ సుజాత వీరయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో 50 మంది కార్యకర్తలతో సోమవారం బీజేపీలో చేరారు. సందర్భంగా వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతూన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాషా భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటిగారి కృష్ణ, వడ్డేపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను వేదిక పైకి పిలవని సైదిరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ పార్లమెంటు బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి సోమవారం తమ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడియారం సెంటర్‌లో సభ జరిగింది. బిజెపికి మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొనడమే కాకుండా సభలో పాల్గొన్నారు.బిజెపి గెలుపును భుజస్కందాలమీద వేసుకున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను బిజెపి గుర్తించలేదు. వేదికమీద పార్టీ చోటా మోటా నాయకులను పిలిచినప్పటికీ కనీసం పరిచయం కోసమైనా ఎమ్మార్పీఎస్ నాయకులను పిలువకుండా అవమానపరిచారు. దీంతో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలంతా తమను వేదిక మీదకు పిలువకపోవడంపై పార్టీ నాయకులను ప్రశ్నించారు. అయితే సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ పాలనకు ఆకర్షితులై ప్రజలంతా మోదీ వైపే చూస్తున్నారని మూడవసారి మోదీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొట్ట మొదటిసారిగా బిజెపి పార్లమెంటు అభ్యర్థిగా సైదిరెడ్డి గెలువబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, నాయకులు పోతెపాక సాంబయ్య, గడ్డం మహేష్, పెరిక ముని కుమార్ తదితరులున్నారు.

# రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం అభినందనీయం

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో రికార్డు స్థాయిలో యాసంగి దాన్యాన్ని కొనుగోలు చేయటమే కాకుండా 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను అభినందించారు. 202324 యాసంగి ధాన్యం సేకరణ పై సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 202223 యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం ఏప్రిల్ 20 నాటికి నల్లగొండ జిల్లాలో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కేవలం 7 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశారని, ఈ సంవత్సరం యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకూ రెండు లక్షల 4000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు వివరిస్తూ ఆదివారం కురిసిన వర్షానికి నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, ప్రత్యేకించి



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవలేదని, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణ మేరకు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయినన్ని టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయటం వల్ల వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోగలిగామని తెలిపారు. రైస్ మిల్లర్లతో డిప్యూటీ తహసిల్దారులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,డిఆర్డిఓ నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఎన్‌కెఎం కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** మండల పరిధిలోని రావిపహడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్‌కెఎం బయో పియుల్స్ ఇథ్థనాల్ కంపెనీ అనుమతులను ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు జిల్లా మాండ్ చేశారు.



సోమవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్‌లో ధరిత్రి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కంపెని రద్దును డిమాండ్ చేస్తూ మండుటెండల్లో సుమారు గంటసేపు ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని ఇథ్థనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ ప్రోడక్ట్స్ తయారయ్యే నాటికి ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యాల పాలవుతారని, భూమి, గాలిలో పర్యావరణాన్ని నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట మండలం చిత్తనూరు వద్ద నిర్మించిన ఇథ్థనాల్ కంపెనీ నుండి విడుదలవుతున్న విష వాయువులతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కంపెనీ పరిసరా ప్రాంతాల్లోని భూముల్లో సారవంతం మొత్తం తగ్గిపోయి ఏలాంటి పంటలు పడడం లేదని, ఆ ప్రాంత ప్రజలు ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. ఈ విషయాలు తెలిసి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెని ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 గ్రామాల్లో నిర్మితమైన కంపెనీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని పాలకులను కోరారు. లేని పక్షంలో కార్మికులు, కర్షకులు, ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, మందారి డేవిడ్ కుమార్, కొప్పోజు సూర్యనారాయణ, పి నాగరాజు, కోట గోపి, గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, మధు,బొడ్డు శంకర్, కాంచనపల్లి సైదులు, కిరణ్, బొల్లెపల్లి వెంకన్న, నర్సింహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/నూతనకల్:** సిపిఐఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవం, మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని గునగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో అరుణపతాకం ఎగురవేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ సిపిఐ, సిపిఎంలు అనుసరిస్తున్న పార్లమెటరీ విధానాల వెలుగులో కేరళ, పచ్చిమ బెంగాల్ మార్గమే మా మార్గం అంటూ నిర్దేశించడంతో తెలంగాణ సాయుధ, రైతాంగ



పోరాటాన్ని విరమింప చేయడం జరిగిందని తెలిపారు. దీంతో మితవాత ధోరణలను వ్యతిరేకిస్తూ అంతర్గత సైద్ధాంతిక పోరాటాన్ని కొనసాగిస్తూ విప్లవకారులు వారితో విడిపోయి సిపిఐ ఎంఎల్‌గా ఆవిర్భవించారని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజల కోసం పార్టీ పని చేస్తున్నట్లు చెప్పారు.

## ఇక్కుర్తిలో కామ్రేడ్ లెనిన్ జయంతి



**ప్రజాపక్షం/మోటకొండూరు :** రష్యాలో జారు చక్రవర్తి ప్రజా కంటక పాలనను అంతం చేసి, కార్మిక వర్గ నియంతృత్వ రాజ్యాన్ని (అక్టోబర్ విప్లవం)స్థాపించిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ పీడిత ప్రజల విముక్తికి మార్గ నిర్దేశకుడు కామ్రేడ్ విఐ లెనిన్ 154వ జయంతి, సిపిఐ(ఎంఎల్) 55వ, ఆవిర్భావ దినంను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఇక్కుర్తిలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ లెనిన్‌తో పాటు, విప్లవోద్యమంలో నేలరాలిన వీర అమర యోధులకు రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ భారత విప్లహోద్యమానికి రివిజనిజం, నయా రివిజనిజం తీరని ద్రోహం తలపెట్టాయని, పార్లమెంటరీ పంథాను చేపట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు విప్లవ పంథాకు తిలోదకాలు ఇవ్వడం మూలంగా, రివిజనిజాన్ని నిర్ద్వందంగా తిరస్కరించిన కమ్యూనిస్టు విప్లవకారులు భారతదేశంలో విప్లవం విజయవంతానికి సరియైన మార్గం దీర్ఘకాలిక సాయుధ ప్రజయుద్ధ పంథాయేనని 1969,ఎప్రిల్ 22 న, సీపీఐ (ఎం.ఎల్) గా ఏర్పడ్డారని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/భువనగిరి–రూరల్ :** భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 15వ వార్డ్ నీరుపేద కుటుంబనికి చెందిన చేనేత కార్మికుడు కొత్తబత్తిని లక్ష్మణ్ అమ్మ కొత్తబత్తిని నరసమ్మ పెద్ద మనిషి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ మేరకు మృతదేహానికి పోలిశెట్టి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పోలిశెట్టి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపుర్ణ, యోగి, వస్తుపుల అభినేయ, చింట్టు, సత్యనారాయణ, బాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈనెల 27న తలపెట్టిన మహనీయుల జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో సోమవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో సమ సమాజం నిర్మించి బహుజన హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. బహుజన హక్కులు సాధించాలంటే సబ్బండ వర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని, అందుకే బహుజన వర్గాలంతా ఏకమై మహనీయుల ఆశయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో వర్గాల ప్రజలు హాజరై ఈ యొక్క సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో బహుజన ప్రజాశక్తి పట్టణ అధ్యక్షులు భారత భూషణ్, ప్రధాన కార్యదర్శి మధు, మండల నాయకులు చేరాల లింగయ్య, డబ్బికార్ హరికిషన్, ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, వల్లమళ్ల యాదగిరి, బిపిఎస్ రాష్ట్ర నాయకులు కుక్క బాల నరసింహ, మూటపురం రవి, పోవ్వారం శ్రీనివాసు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ప్రచారం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని దుబ్బాక గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకుడు శుభకోటి శశికృష్ణమాచారి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు గుండాల అంజయ్యల ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేయాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి, సత్యనారాయణ, కంబాలపల్లి సైదులు, శుభకోటి శ్రీకాంత్, నరేష్, వేముల శివ, శ్రీనివాస్, రవి, యాదాసు లక్ష్మణ్, కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, హరిబాబు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : పార్లమెంట్ బీఆరెస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయసింహా రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావులు పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కృష్ణారెడ్డి గెలుపుకు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలన్నారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ ఆంగోతు లలితాహాతీరాం, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీనాయక్, నాయకులు మోసిన్అలీ, యాదగిరిరెడ్డి, వీరకోటిరెడ్డి, చిట్టిబాబునాయక్, నల్లమోతు సిద్దార్థ, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 27 నుంచి సమ్మర్ క్యాంప్ తరగతులు



ప్రజాపక్షం / మిర్యాలగూడ: ఈనెల 27 నుంచి పెజె రషీద్ పేరుతో స్థానిక ఉస్మానియా మజీద్‌లో పిల్లకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జమాతే ఉల్మా నియోజకవర్గ అధ్యక్షుడు వలిఉల్లా తెలిపారు. సోమవారం మసీదులో సమ్మర్ క్యాంప్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 6 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు మంచి అలవాట్లు, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు 20 రోజుల పాటు మసీదులో సమ్మర్ క్యాంప్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10.30గంటల వరకు పలు కోర్సులు నిర్వహించి పరీక్షలు అయ్యాక ప్రతిభ చూపిన విద్యార్థులకు సైకిళ్లను బహూకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మౌలానా అతిక్కుల్ రెహమాన్, మౌలానా మన్నాన్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అహ్మద్ చావుష్, కౌన్సిలర్ జాని, బాబ్‌జాని, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.ఇస్మాయిల్, మార్గన్‌పాషా, నవాజ్, సుల్తాన్, నిసర్, హఫీజ్, సికిందర్, కరీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు, హమాలీ, రైతు కూలీల కోసం శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, సభ్యులు యాస వరలక్ష్మి, లోడి రోహిణి, శ్రీలత, బొబ్బలి పద్మ, శిరీష రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసి ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి వల్గాస్ రాజు కాళ భైరవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చ భువనగిరి మండల అధ్యక్షుడు మాణిక్యం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బస్వాపురం, వడపర్తి, హన్మాపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించాలని కోరారు. వాతావారణం మార్పులు కావడంతో వర్షాలు పడే అవకాశాలు ఉందని వర్షం వస్తే ధాన్యం తడిసి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత పదిహేను రోజుల క్రితం ధాన్యాన్ని కేంద్రాలను తరలిస్తున్నప్పటికీ తూకాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈనేల 23న జరిగే ఆయన నామినేషన్ ర్యాలీలో ప్రతి రైతు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్ర సురేష్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ సోషల్ మీడియా కుషంగల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి అనిల్, కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులు బబ్బూరి సురేష్, మండల్ కిసాన్ మోర్చ సెక్రటరీ ఏడ్ల చంద్రశేఖర్, కిసాన్ మోర్చ మండల నాయకులు పిన్నం నారాయణ, మండల నాయకులు పిన్నం గనేష్, కడారి వెంకటేష్, అన్నెపు బాను తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను తిట్టడమే కాంగ్రెస్, బిజెపి పనా..?



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : మాజి మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆపార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భువనగిరిలో మాట్లాడిన మాటలు వింటేనే ఆయన ముందే ఓడిపోతున్నారని అంగీకరిస్తున్నట్లు ఆరోపించారు. ప్రజలకు చెప్పడానికి ఏమి లేక కొంత, ప్రజలను మోసం చేయడానికి ఏమి లేక కేసీఆర్‌ను తిట్టి బతుకుతున్నాడన్నారు. 120 రోజులు అవుతున్న సుపరిపాలన ఎక్కడ ఉంది...? ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి సంస్కారహీనమైన భాష మాట్లాడుతున్నారని, ప్రజలుకు అవసరమైన ఏ ఒక్కటైనా మంచి మాట మాట్లాడారా అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఆయన ప్రభుత్వంలో చేసిన మంచి పనులు చెప్పడానికి ఏమీలేక కెసిఆర్‌ను తిడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బిజెపిని గెలిపించాలని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బరిలో నిలిపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బుడిద బిక్షమ్మయ్య గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, చింతల వెంకటేశ్వరరెడ్డి, జడల అమరేందర్ గౌడ్, జనగాం పాండు, ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్, ర్యాకల శ్రీనివాస్, ఆంజనేయులు, కేశవపట్నం రమేష్, జెక్క రాఘవేందర్ రెడ్డి, కస్తూరి పాండు, సిలివేరు మద్దు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట : అన్ని వర్గాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి అని మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ, నిబద్ధతతో వేణారెడ్డి పార్టీ అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీనే కాకుండా మిగత అన్ని పార్టీల నాయకులతో ఆయనకు మంచి సంబందాలు ఉన్నాయని గుర్తు చేశారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజవర్గాల్లో ప్రతి గ్రామంలో కనీసం 50మంది నాయకులు, కార్యకర్తలను పేరుపెట్టి పిలువగల మేధాసంపన్నుడు వేణారెడ్డిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్, పొలగాని ధనుంజయ్ గౌడ్, రుద్రంగి రవి, జాటోతు రాజేష్ నాయక్, మాద నవీన్, రావుల రాంబాబు, వీర్ల వాసు, పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాద్దుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు టిఫిన్ పంపిణీ చేశారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : బిఆర్ఎస్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం అవుతుందని బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన బా.రా.సా నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కరెంటు పోయి, నీళ్ళు పోయి, రైతు బంధు లేదు, రైతు భీమా లేదు ఆరు గ్యారంటీల అమలు అసలే లేదని విమర్శించారు. రైతు బిడ్డగా నల్లగొండ జిల్లా రైతుల గోస తెలిసిన తనను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే నల్లగొండ అభివృద్ధి కొరకు పార్లమెంటులో గళమెత్తుతానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్లమెంటు ఎన్నికల కో ఆర్డీనేటర్ రెగట్ట మల్లికార్జున్ రెడ్డి, బా.రా.స నాయకులు కో నేనావత్ కిషన్ నాయక్, కంకనాల ప్రవీన వెంకట్ రెడ్డి, రమావత్ దస్రు, టి.వి.ఎన్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, తులసీరాం నాయక్, అభిషేక్ నాయక్, రమావత్ రమేష్ నాయక్, గుండెబోయిన లింగం యాదవ్, రమావత్ రూప్ల, మహిళామండల ప్రధాన కార్యదర్శి కళమ్మ, ఉపాధ్యక్షురాలు బొద్దుపల్లి ధనమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25న కెసిఆర్ రోడ్డు షోను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/తుంగతుర్తి : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 25న భువనగిరి జిల్లా కేంద్రంలో సిఎం కేసీఆర్ రోడ్డుషోను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త భువనగిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ మీద వచ్చిన వ్యతిరేకతను బిఆర్ఎస్‌కు కలిసి వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ మార్పిడి జరిగిన ప్రతిసారి వివిధ పార్టీల నుండి వలసలు పోవడం సహజమన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తలు, నాయకులను కాపాడటం కోసం మాజీ సిఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని కవిత, రాములుగౌడ్, దశరథ, గోపగాని శ్రీను, మల్లెపాక వెంకన్న, తడకమళ్ల రవి, బొంకూరి మల్లేష్, వెంకటేష్,సాయికిరణ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన పాఠశాల డైరెక్టర్



ప్రజాపక్షం/చిట్యాల : రోడ్డు ప్రమాదంలో స్పృహ కోల్పోయిన వ్యక్తికి స్థానిక పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలను కాపాడిన సంఘటన నల్లగొండ ఆదివారం రాత్రి జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన చీరాల కృష్ణయ్య, చీరాల జనార్ధన్‌లు హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామానికి బయలుదేరారు. చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని భువనగిరి క్రాస్ రోడ్డు దగ్గరికి చేరుకున్న సమయంలో వర్షం కురుస్తుండటంతో వారి వాహనం అదుపు తప్పి క్రింద పడిపోయారు. ఈ సంఘటనలో జనార్ధన్ తలకు గాయం అయి తీవ్ర రక్తం స్రావం కావడంతో స్పృహ కోల్పోయాడు. ఆ సమయంలో అటువైపు వచ్చిన స్థానిక గ్రీన్ గ్రోవ్ స్కూల్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి వెంటనే సదరు గాయపడిన వ్యక్తికి సిపిఆర్ పద్ధతిలో చికిత్స అందించడంతో జనార్ధన్ స్పృహ లోకి వచ్చారు. అతనిని వెను వెంటనే తన కారులో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. సదరు వ్యక్తికి సరైన సమయంలో సిపిఆర్ ప్రక్రియ చేయడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలియజేశారు. ప్రస్తుతం జనార్ధన్ ఆరోగ్యం నిలకడగా ఉంది. వ్యక్తిని ప్రాణ నష్టం నుండి కాపాడిన వేణుగోపాల్‌రెడ్డిని ఎస్ఐ సైదాబాబు సోమవారం శాలువతో సత్కరించారు.

# నేనావత్ దేబ మృతి బాధాకరం



ప్రజాపక్షం/దేవరకొండ : దేవరకొండ మండలం రవీంద్ర నాయక్ తండాకు చెందిన నేనావత్ దేబ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం రవీంద్ర నాయక్ తండాలో దేబ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్ ,నాగవరం ప్రభాకర్ రావు,గాజుల రాజేష్,శ్రీను,నూతన గంటి గోపాల్ తదితరులున్నారు.

## సన్నాహక సమావేశానికి బయలుదేరిన నాయకులు

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** హాలియాలో జరిగే కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజక వర్గ స్థాయి నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల కేంద్రంతో పాటు యల్లాపురం, బోయగూడం ,కొంపల్లి , రాజవరం రంగూండ్ల ,నేతాపురం గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దిలీప్ రెడ్డి ,గడ్డం సాగర్ రెడ్డి ,నాయకులు బాస్కర్ రెడ్డి ,బద్దెల వెంకన్న , పిట్టల కృష్ణ, లింగారెడ్డి , వెంకటేశ్వర్లు, లింగయ్య , సైదులు ,ప్రశాంత్ ,నాగ రాజు , తదితరులు వెళ్ళారు.

## భువనగిరిలో గెలుపు కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/ఆలేరు :** బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలను ఇచ్చిందని ఐదు గ్యారంటీలు 100 రోజుల్లోనే నెరవేర్చమని ఒక్క గ్యారెంటీ ఆగస్టు 15 తర్వాత చేయబోతున్నామని రైతులకు సూచించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటిగా ఉండి నన్ను ఓడగొట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉన్నదని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని దిమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్, కోరుటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ రైల్వే ట్రాక్‌పై గుగులోతు విజయ్ అనే యువకుడు సోమవారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పరిశీలించగా అతని జేబులో సూసైడ్ లెటర్ లభించిందని పోలీసులు తెలిపారు. గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన గుగులోతు విజయ్‌గా గుర్తించారు. అతని జేబులో సూసైడ్ లెటర్ కూడా ఉందని తెలిపారు. నా చావుకు ఎవరు కారణం కాదని, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితులు కారణమని, ఊర్లో ఒక వ్యక్తి దగ్గర రూ.5వేలు తీసుకున్నానని, రూ.5వేలు అతనికి ఇవ్వమని వాళ్ల అన్న సెల్ నెంబర్ వాళ్ల నాన్న సెల్ నెంబర్ రాశారని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టంకై స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## తడిసిన ధాన్యాన్ని కొనాలంటూ రాస్తారోకో



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఐ కె పి సెంటర్ లో పోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ రైతులు రోడ్డు ఎక్కి రాస్తారోకో చేశారు. సోమవారం అమ్మానాబోలు మోత్కూర్ రోడ్డు పై తడిసిన ధాన్యంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డు పై బైటయించారు . నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కళ్ళంలో పోసిన వరి ధాన్యం తడిసి ముద్దాయిందని, వరద నీటికి వరి ధాన్యం కొట్టుకుపోవడంతో చేతికి వచ్చిన పంట ను నష్ట పోవడంతో రోడ్డు పై బైరాయించి ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం కొనాలంటూ రైతులు చేస్తున్న ఆందోళనకు జిల్లా అధికారులు స్పందించారు. క్షేత్ర స్థాయిలో ధన్యమును పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం కొనుగోలు చేశేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళను విరమించారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ఐకమత్యంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/వేములపల్లి :** జరగనున్న లోక్ సభ ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో పర్యటించగా వేములపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి ఆయనను శాలువతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ వైఖరితో దేశం దశాబ్ద కాలం వెనుకబడిందని ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ పరిపాలనే తధ్యమని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంత ఐక్యమత్యంతో పనిచేసి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల బుంగ వెంకన్న,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తి రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బొంగర్ల వినోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల వెంకన్న, జానయ్య, కోటసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంది



**ప్రజాపక్షం/మునగాల :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని కోదాడ మాజీ ఎంఎల్ఏ బొల్లం మల్లయ్య యాదవ్, పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్యగౌడ్ లు అన్నారు. సోమవారం సాయంత్రం మునగాలలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని, పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని అన్నారు. రైతులకు ఇస్తామన్న రెండు లక్షల రుణమాఫీ ఏమైందని, మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు ఎటుపోయాయని అన్నారు. కాంగ్రెస్ పాలనకు, బిఆర్ఎస్ పాలనలో తేడా ఎంతో ప్రతి కార్యకర్త గ్రహించి ఈ ఎన్నికల్లో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతరాములు, రామిరెడ్డి, మాజీ జడ్పిటిసి కోలా ఉపేందర్, యలక వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండలంలోని వెలిదండ గ్రామంలో కామ్రేడ్ లెనిన్ 154 జయంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సిపిఐ సిపిఎం పార్టీలు అనుసరించిన రివిజన్ ఇస్తూ నయా రివిజనిస్టు విధానాలను తిరస్కరించి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చార్మి జిందార్, తరిమెల నాగిరెడ్డి, దేవుపల్లి నాయకత్వంలో సిపిఐ(ఎంఎల్) పార్టీని స్థాపించారని అన్నారు. పీడితుల పక్షాన నిలబడి దొరలు,పటేళ్లు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయని భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను కోటి గ్రామాలను నిర్మించిందన్నారు.దేశంలో పిడిత ప్రజల విముక్తి కోసం సిపిఐ(ఎంఎల్) ద్వారానే సాధ్యమవుతుం ద న్నారు.కార్యక్రమంలో ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్,నాయకులు కామళ్ల శ్రీను, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, చింతమల్ల సాంబయ్య, పాలూరి సూర్యం, పోటు శ్రీహరి, జనగాని లక్ష్మయ్య, సిహెచ్ పర్వతాలు, చామకూరి వెంకటి, శ్రీనివాస్‌రెడ్డి,పోటు అనసూర్య, పోటు మంగమ్మ, పిల్లుట్ల మట్టమ్మ, వల్లభదాసు ఎల్లమ్మ పాల్గొన్నారు.

## సిపిఎం గెలుపు భువనగిరి సమగ్రాభివృద్ధికి మలుపు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కార్పోరేట్ బిజెపిని ఓడించాలని శ్రామిక ప్రజల హక్కుల కోసం నికరంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్ భువనగిరిలో భువనగిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో పదేళ్ల పాలన కొనసాగించిన బిజెపికి ముగింపు పలకాలని కోరారు. అధిక ధరలు నిరుద్యోగము, ఆర్థిక సంక్షోభం వల్ల పేద, మద్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాల పాలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. ఎలక్ట్రోల్ బాండ్స్, పెద్ద నోట్ల రద్దు రఫెల్ యుద్ధ విమానాలకు కొనుగోలులో బిజెపి అవినీతి చర్యలకు పాల్పడిందని అన్నారు. వ్యవసాయ సంక్షోభం వల్ల రైతాంగం చితికిపోయిందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్, జగదీష్, కొండమడుగు నర్సింహ, రాష్ట్ర నాయకురాలు ఆశలత, వంగూరి రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, బీబీనగర్ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు లావుడియా రాజు, పల్లెర్ల అంజయ్య, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

**ప్రజాపక్షం/మునుగోడు :** బిఆర్ఎస్ మునుగోడు మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి సోమవారం మండల అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేశారు. తన రాజీనామను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్ర కుమార్‌కు రాజీనామ లేఖను సమర్పించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా నాకు సహాయ సహకారాలు అందించిన బిఆర్ఎస్ నాయకులకు ,కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు. నా వ్యక్తిగత కారాణాల వలన పార్టీ సభ్యత్వానికి, మండల అధ్యక్ష పదవికి రాజీనామ చేశానని తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/అనంతగిరి :** మండలంలోని శాంతినగర్ 33/11 కెవి సబ్ స్టేషన్‌కు వచ్చే 33 కెవి సిరిపురం లైన్‌కి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మనరికివేత , మరమ్మత్తుల కారణంగా శాంతినగర్, లక్కారంలో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ కీర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## లింగయ్యకు జగదీష్‌రెడ్డి నివాళులు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు తండ్రి ఐతబోయిన లింగయ్య గౌడ్ (80) అనారోగ్యంతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతు మృతి చెందారు. సోమవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో లింగయ్య మృతదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మీ, ఎంపీపీ నెమ్మాది భిక్షం, పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, సూర్యాపేట జెడ్‌పిటిసి భిక్షం, వెంకటేశ్వర్లు, మహేష్ కుమార్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



ప్రజాపక్షం/– చండూరు : కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల నాయకులు పంతంగి గిరి గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చండూరులో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో ప్రజలనుంచి మంచిఆదరణ లభిస్తున్నందున చామల కిరణ్ కుమార్‌రెడ్డి 2లక్షల మెజార్టీతో గెలువడం పక్కా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో సంతృప్తిగా ఉన్నారని అన్నారు. రైతు రుణ మాఫీని ఒకే దఫాలో ఆగస్టు 15లోపల రుపమాజీ చేస్తాననడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

## బిజెపికి మహిళల పూర్తి మద్దతు



ప్రజాపక్షం/ఆలేరు : కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి పార్టీకి మహిళలు పూర్తి మద్దతు ఇస్తున్నారని భువనగిరి పార్లమెంటు ఇంచార్జి గొల్లపూడి విజయ్, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ కాలనీలో మహిళా సమ్మేళన కార్యక్రమం ఆలేరు పట్టణ బిజెపి అధ్యక్షురాలు చింతకింది కీర్తన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు విజయ, పార్లమెంటు కోకన్వీనర్ బొమ్మగాని రాజమణి, మాధవి లతా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కేసిఆర్ రోడ్‌షో




ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : ఎలక్షన్ ప్రచారంలో భాగంగా భువనగిరి పట్టణంలో కేసీఆర్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేషం గెలుపు కోసం ఈ నెల 25న నిర్వహించె రోడ్ షో కార్యక్రమ ఏర్పాట్లను జనగాం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్న బోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిరంజీవి, నర్సింగరావు, సుభాష్ సూరజ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విముక్తికి మార్గం విప్లవ ఉద్యమాలు



ప్రజాపక్షం/కోదాడ : విముక్తికి మార్గం విప్లవ ఉద్యమాలు అని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. సోమవారం పట్టణంలోని లాల్ బంగ్లాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంతో పాటు లెనిన్ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రివిజనిజానికి, నయా రివిజనిజానికి వ్యతిరేకంగా నక్సల్బరీ వెలుగులో విప్లవకారుల నాయకత్వంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ జన్మదినం సందర్భంగా సిపిఐ(ఎంఎల్) పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు.55 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అనేక త్యాగాలతో రాజ్య నిర్బంధాలను ఎదుర్కొంటూ ఒడిదుడుకులను తట్టుకుని విప్లవోద్యమాలు ముందుకు సాగుతున్నాయన్నారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికల వేడి రాజుకుందని,ప్రస్తుతం పాలిస్తున్న మోడీ విధానాలు దేశంలో ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామిక విధానాలపై ప్రశ్నించేశక్తులపై అణచివేత కొనసాగుతున్నదన్నారు. రైతాంగం, కార్మికులు,అన్ని వర్గాల ప్రజలను సమస్యల్లోకి నెట్టి సంపన్నవర్గాలకు కార్పొరేట్ శక్తులకు దేశాన్ని అప్పజెపుతున్న పరిస్థితి కొనసాగుతుందన్నారు.ప్రజలు ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ శక్తులను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, ఐఎఫ్‌టియూ సహాయ కార్యదర్శి వి. నరసింహారావు, విజయ్, మైసయ్య, వీరబాబు, సైదులు, సురేష్, నాయక్, వెంకన్న పాల్గొన్నారు.

# ఆగిఉన్న కంటైనర్‌ను కారు ఢీకొని భార్యాభర్తలు మృతి





ప్రజాపక్షం/మునగాల : ఆగి ఉన్న కంటైనర్‌ను కారు వెనుక నుండి ఢీకొట్టడంతో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా లోని మునగాల మండల పరిధిలోని ముకుందాపురం సమీపాన పెట్రోల్ బంక్ వద్ద సోమవారం ఉదయం 8:30 గంటలకు చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నివాసం ఉంటున్న నవీన్‌రాజు (27), భార్య భార్గవి (24)లు భార్గవి భర్తడే వేడుకలను హైదరాబాద్‌లో ఉంటున్న నవీన్‌రాజు తల్లిదండ్రుల మధ్య జరుపుకునేందుకు శనివారం భార్యాభర్తలు వెళ్లారు. బర్తడే వేడుకలను ముగిసిన అనంతరం సోమవారం ఉదయం 5గంటలకు ఇంటి నుండి విజయవాడకు కారులో బయలుదేరారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలం ముకుందాపురం సమీపాన పెట్రోల్ బంక్ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న కారు అతివేగమే, నిద్రమత్తుతో రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో కారు కంటైనర్ కిందకు దూసుకుపోయింది. దీంతో భార్యాభర్తలిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా వీరి వివాహమై రెండు సంవత్సరాలైందని, ఇంకా పిల్లలు కూడా పుట్టలేదని, నవీన్‌రాజు విజయవాడలోని శ్రీచైతన్య కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న మునగాల ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని కంటైనర్ కింద ఇరుకుపోయిన కారును క్రేయిన్ సాయంతో తీసి మృతులను బయటకు తీశారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెట్రోల్ బంక్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/చిట్యాలః అకాల వర్షాలకు తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల రూరల్ శాఖ కార్యదర్శి అరూరి శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని వెల్మినేడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. వీటిని సోమవారం పరిశీలించిన అనంతరం శ్రీను మాట్లాడుతూ కరువు వల్ల నీరు లేక పంటలు నష్టపోయిన రైతులకు అకాల వర్షాలు మూలిగే నక్కపై తాటి కాయ పడిన చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెలకంటి నర్సింహ్మా, నల్ల బుచ్చిరెడ్డి, దేశబోయిన నర్సింహ్మా, నల్ల బుచ్చిరెడ్డి, యంపళ్ళ బుచ్చిరెడ్డి, సరకంటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలింగమంతుల స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

ప్రజాపక్షం/కోదాడరూరల్ : మండలంలోని రెడ్లకుంట గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ లింగమంతుల స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అశేష భక్త జనవాహిని సమక్షంలో అంగరంగవైభవంగా ఘనంగా నిర్వహించారు. సకల జనసంరక్షణార్థం విశ్వ మాన కళ్యాణం కొరకు అంబికా పంచాయతన పూర్వక చండీయాగ మహోత్సవములు గ్రామ పురోహితులు చల్లా గోపయ్యశాస్త్రి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 10 వేల మందికి భక్తులకు గంగవరపు లక్ష్మి ఐరావుసుజాత దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిపి మల్లెల రాణిబ్రహ్మయ్య, జడ్‌పిటిసి మందలపు కృష్ణకుమారిశేషు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలరమేష్, మాజీ సర్పంచ్ సాధినేని లీలాఅప్పారావు, కనగాల నాగేశ్వరరావుపురమాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ అమరబోయిన వెంకటేశ్వర్లు, చిర్రా సైదులు,



కమిటీ సభ్యులు చెర్ల నరసింహారావు, మెండె సత్యనారాయణ, మెండె శ్రీను, నరసాని వీరయ్య, నరసాని గురుప్రసాద్, అమరబోయిన రాముడు , భక్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది



ప్రజాపక్షం/మునగాల : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కోదాడ నియోజవకర్గ నాయకులు పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గద్దం లింగయ్య తండ్రి గద్దం గంగయ్య గతవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి గంగయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామకృష్ణయాదవ్, గద్దం లక్ష్మి నారాయణ, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేప పరశురామ్ రెడ్డి మృతి బాధాకరం



ప్రజాపక్షం/దేవరకొండ : దేవరకొండ మండలంలోని జిల్లపల్లి గ్రామానికి చెందిన దేప పరశురాం రెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్ రెడ్డి అన్నారు. సోమవారం పరశురాం రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోదిన్, రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగా రెడ్డి,కాటం కైలాసం, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా మంజూరైన ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మండలంలోని ఆలగడప జడ్పీహెచ్ఎస్, కాల్వపల్లితండా, ఐలాపురం, గోగువారిగూడెం, కుంటకిందితండా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠవాల కింద తాగునీటి వసతి, పాఠశాల స్లాబ్, పెచ్చులు ఊడిన చోట ప్లాస్టరింగ్ చేయడం వంటి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలలో మంజూరు చేయబడ్డ పనులు వేగవంతంగా పాఠశాలల పునః ప్రారంభం లోపల పూర్తి చేయాలన్నారు.